# పతిద్వేషి

రచన :
శ్రీ. శ్రవణం లక్ష్మీపతి.

నూతన వధూవరు లిరువురు పెండ్లి పీటపైకూర్చుని యుండ, మంగళవాద్యములు మిన్ను ముట్టుచుండ, పండితులు శ్లోకములు వర్ణించుచుండ ముతక చీరెలు కట్టి కానీయంత కుంకుమబొట్టు పెట్టుకొని, కాళ్ళకు పసుపురాసుకొని హడావిడిగ అటువిటు పరువెత్తుచున్న ముత్తయిదులతోడను, రకరకముల వలువలు ధరించి ఆనందముగ అటునిటు తిరుగుచున్న యువతుల తోడను, యువతులను గాంచి నవ్వతూ, వెక్కిరింపుగ గాంచుచున్న యువకులతోడను, యువకుల నవ్వును గాంచి లోలోపల బాధపడుతున్న పూర్వాచార పరాయ ణులూ అటనుండ - కాగితపు పువ్వులతోడను, మామిడి తోరణములతోడను ఆకర్షణీయముగ అలంకరించి యున్న ఆ వివాహమ్మంటపము కళ కళలాడుచుండెను.

నూతన వధూవరు లిరువురూ, కళ్ళతో మూగసైగలు చేసికొనుచూ ముసిముసి నవ్వులు నవ్వు కొనుచుండ- చూచిన శాంతమ్మకు కళ్ళవెంట ఆనందబాష్పములు రాలాయి. ఆమెన్నో ఏళ్ళతరబడి చావు బ్రతుకుల మధ్యపడివుండి కూడా, ఎదురుచూసిందీ రోజుకోసమే! ఆమెకు తింటానికి తిండిలేకపోయినా వున్నది కొడుకు కాలేజీ చదువుకై వెచ్చించి జీవచ్ఛమై యున్నదీ శుభ సమయం కోసమే!! ఆమెకింకేమి కావాలి? ఆమె ఆశించిన కలలు నిజమైనాయే! తనయుడు యోగ్యు డైనాడు! అంతేకాదు ఒకపెద్ద ఆఫీసరైనాడు! ఇంకా మెకు కావలిసిందేముంది? ఏ తల్లికిగానీ, తన తన యుని ఆనందంకన్నా ఏంకావాలి? తన సంతానం యొక్క పేరు ప్రఖ్యాతుల కోసమే ప్రతి తల్లీ ఎదురు చూస్తుంటుంది. అందుకోసం తన రక్తాన్నైనా తనయునికి తీసియివ్వటానికి ఏతల్లీ వెనుకాడదు ఇది కటికసత్యం.

యధా విధిగా పెళ్ళిజరిగిపోయింది. దానివెంటే మిగిలిన తంతులూ జరిగిపోయాయి. బందువులు, స్నేహితులు మొదలగువారంతా ఎవరి దారినవారువెళ్ళి పోయారు. పెళ్ళి కూతురును కూడా తల్లిదండ్రులు వెంటపెట్టుకొని పోయారు. అంతకుముందు కళ కళ్ళా డుతున్న ఆ వివాహ మంటపము శోభావిహీనమై యుంది.

ప్రస్తుతంయింటిలో శాంతమ్మ ఆమె తనయుడు రాజారాం! మాత్రం వున్నారు.. తనయుణ్ణి వుద్దేశించి తల్లి - "నాయనారాజా! నీ చదువు పూర్తియింది. నీ సూక్ష్మబుద్ధికి తగ్గట్టు పెద్ద ఆఫీసరయినావు. రేపో! మాపో! నేనూ, బంగారమ్మత్త (ప్రక్కింటావిడ) వెళ్ళి గౌరి (పెళ్ళికూతురుని) తీసుకొస్తాము. మీరు చిలుకా గోరింకల్లా, రతి మన్మదుల్లా సంసారమనే ఏటిలో యీదుతూ, హాయిగా విహరిస్తుంటే చూచి ఆనంది స్తాను. అంతే! నాకంతకంటె ఆనందమవసరంలేదు అటుపై హాయిగా కన్ను మూసినా నాకు బాధలేదు నాయనా!" అంటున్న తల్లిమాటలకడ్డువచ్చి రాజారాం, "అమ్మా! పస్తులతో కడుపు మాడ్చుకొని, చినుగు గుడ్డలతో చింకి చాపపై పండుకొని, రెక్క విరుగ గొట్టుకొని రక్తాన్ని చెమటగాఓడ్చి కష్టించి యీనా మొక్కనింత వృక్షాన్ని చేసావు. నా ఆనందంకోసం నీ ఆనందాన్ని అన్యాయంగా పిండి పిప్పిజేసుకున్నావ్! నా భావిసౌఖ్యంకోసం నీరక్తాన్నవలీలగా పిండి నాలో సౌఖ్యమనే మొక్కను జన్మింపజేసావ్! నీ చలువ వలన నేను హాయిగా ఏబాధాలేకుండా ఇంతవాణ్ణయ్యాను. కానీ! నా తల్లివైన నీవందుకు విరుద్ధంగా, నాకోసంగా అనేక కష్టాలు పడ్డావు. ఇప్పటి నా సుఖ జీవితానికి బీజంవేసిందెవరమ్మా? నీవు. అటువంటి నీవునన్నొ దిలివెళతావా? అయితే, నాలోని విజ్ఞానాన్నిగాని నాకీర్తి ప్రతిష్టలనుగానీ గాంచి ఆనందించగలవా రెవ్వరూ లేరన్నమాట. అంటే, యీ రాజా! మోడు వారినవృక్షమౌ తాడమ్మా! మోడువారిన వృక్షమౌతాడు. నీవింకాబ్రతకాలి. నాతల్లి నేనున్నంతకాలం వుండాలి. ఉండాలమ్మా! వుండాలి, వెళ్ళిపోకమ్మా! వెళ్ళిపోకు" అంటూ చంటిపిల్లవాడిలా బావురుమన్నాడు.

కొడుకుదుఃఖపూరిత వాక్కులనువిన్న ఆతల్లి కొయ్యి జారిపోయింది ఏదో తనుమాట వరుసకన్న మాటలకే తనయుడిలా అయిపోయాడే! తనయునికి తల్లిపై యింతప్రేమను జనింపజేసిన ఆపరమాత్ముని మనస్సెంత మృదువైనది. వెంటనే తేరుకున్న ఆమాత కొడుకును కౌగలించుకొని, "నాయనా! ఏదో ఆనందంలో మాట వరుసకన్నాను- కానీ, నిన్నువిడచి నేనెక్కడికి వెళ్ళతానుబాబూ!" అని ఓదార్చింది. తల్లి అనునయ వాక్కులకు మంచుకరగిన మాదిరి కరగిపోయాడా తనయుడు. ఆహా! ఏమా తల్లీ కొడుకులప్రేమ! లోకంలో ఎవ్వరైనసరే! ఇటువంటి పవిత్రప్రేమకు నివాళులెత్తవలసినదే!

గౌరి కాపురానికొచ్చింది. గౌరినిజంగా గౌరీదేవి లాటిదే. అందంలోగానీ, పతివ్రతా ధర్మంలోగానీ ఆయంబకు ప్రతిరూపం, ఆరు అడుగుల ఎత్తుకలిగి, కాలియందెలుగల, గలలాడుతుండ అంబలా అలంకరించుకొని, గృహకృత్యములలో నిమగ్నమైయున్న ఆయమ్మనుగాంచి శాంతమ్మ ఆనంద పరవశురాలైంది.

"ఏమేగౌరీ! ఎందుకే అంత హడావిడి! ఆ ఖంగారులో ఏదైనాగడప కొట్టుకునేవు." అని నవ్వుతూ, అనగా-

"మరి చురుకుగా పనిచేయికపోతే, కావ్యాలు పాటం తటవి సర్దుకోవండి. మందబుద్ధి ఎన్నో ఆశలు పెట్టుకున్నా! తనువున్నచోటునుండి అడుగు కదప లేడు. , అదే, !సూక్ష్మబుద్ధి ఊహించుకున్న దానికంటే ముందుకు పోగలుగుతాడు. చూసారండీ, మందబుద్ధికి. సూక్ష్మబుద్ధికితేడా!" అని-నవ్వుతూవచ్చి చంటిపాపవలె శాంతమ్మ ఒళ్ళో వాలిపోయింది. ఆచిన్నారి కోడల్నా అత్త వక్షానికి హత్తుకుని బుజ్జగించింది.

ఇలాగే, ఆనందంగా రోజులు దొర్లిపోతున్నాయి. అన్ని రోజులు ఒకమాదిరిగానే వుండవు. మానవుడు పుట్టిందాది అనేకదశలు మారుస్తుంటాడు. అనేకసుఖాల "నుభవిస్తుంటాడు. వెంటనే కటికబాధలకెఱయౌతుంటాడు. 'వెలుగువెనకే చీకటని "సుఖలవెంటే కష్టాలుంటాయ్: ఇది మానవజీవితాలకు సహజం. అక్షరాలా అలాగే జరిగింది. కోడల్నీ కొడుకునీ చూచి ఆనందాబ్ధి నోలలాడుతున్న ఆతల్లి సంతోషాన్ని భగవంతుడు చూశ్కేకపోయాడు. గౌరిని తన కరకు కోరలతో ఎగరేసుకుపోయాడంతే! గౌరి యికలేదు. ఆమె ఆత్మ పరమాత్మను కలిసింది.

గౌరిమరణం శాంతమ్మ గుండెలలో ఆరని అగ్నిని సృజించింది. "అమ్మా! నేనుచచ్చినా బాగుండెడిది. ముక్కు పచ్చలారని పిల్లవు. ఇంకాముద్దు ముచ్చట లన్నా సరిగ తీరకుండగనే నిన్నా భగవంతు డెత్తుకు పోయాడా గౌరీ! యికనీవిక్కడ లేవుగా అమ్మా! నీవెళ్ళిపోయేప్పుడు నన్నుకూడా తీసుకెళ్ళిపోయావమ్మా" అంటూ బావురుమంది.

ఇకరాజారాం దుఃఖాని కవదులులేవు. అతడు 'గౌరి' శవంపైబడి," గౌరీ! నన్నొదిలి పోయావా? నేను పాపాత్ముణ్ణనుకొని నాకు దూరంగావున్నావా! అందుకే అంతమైపోయావా? అందుకేనా?" అంటూ మాటలు పెగలక ఆడుదానివలె రోదించాడు. ఏమైనప్పటికీ ఆమె వారికిలేదు.

గౌరి చనిపోవటంతో శాంతకన్నం సహించటం లేదు. రాజారాం అసలు ముట్టుకోవటం లేదు. ఆహారం లేకపోతే, నీరసించిపోతారని బంగారమ్మ అన్నంతీసు కొచ్చినా, ఎవరూ తినడంలేదు. ఈ విధంగా వారం రోజులుగడచాయ్: తరువాత, తరువాత ఆ తల్లీ తనయు లీలోకంలో పడ్డారు. తల్లి ఆజ్ఞ ప్రకారం, రాజారాం ఆఫీసుకెళ్ళటం రావటం పరిపాటైంది. ఇప్పుడతనొక మనిషయ్యాడు, కానీ గౌరిగుర్తు కొచ్చినప్పుడల్లా పిచ్చి వాళ్ళా కేకలేస్తాడు. ఏడుస్తాడు.

కొన్ని రోజులనుంచీ ఆహారం తినకపోవటంతో శాంతమ్మ నీరసించిపోయింది. అయినా, సత్తువ కూడదీసుకొని వంటపనులు ఇత్యాది నిర్వర్తిస్తుంది. కాలచక్రంలో రోజులు రంపులరాట్నం తిరిగినట్లు తిరిగి పోతున్నాయి. నేడు పోయినరోజు మరి రేపురాదు. మానవుడు ఆరోజులోనే ఎన్నోఇహపరం సాదకమూలైన పనులుచేయాల్సుంది. ఆరోజునాతడు వదిలాడా! అతడొత్తి మూర్ఖుడన్నమాట.

"మనంప్రతిక్షణానికీ అంత్యానికి దగ్గరవుతున్నాం. అదుగో కాలుడు తనకరకపు కోరలతో కాచుకొని యున్నాడు. త్వరపడు! ఆతడురాక ముందే నీవు పుణ్యకార్యా శక్తుడవై యుండు! పరలోక సౌఖ్యానికి మార్గాన్నన్వేషించు" అనే పండితుల సూక్తులు రాజారాం శ్రవణకుహురములం బడినవి.

"నాయనా! మళ్ళీపెళ్ళాడి వంశాన్ని నిలబెట్టు" మన్న తల్లిమాటలు అతనికి వేదవాక్కులయాయి.

అవును "నపుత్ర స్వగతర్నాస్తి" అన్నారు. అటు వంటప్పుడు తనకు బార్యైనా లేందే, పిల్లలెలాపుడతారు. తాను వున్నామనరకాన్నుండెలా తప్పించుకో గలుగుతాడు. 'బార్యతోసంసారమన్నా చేయకుండా దిక్కుమాలిన చావుచచ్చా' డనిపించుకొనుట మంచిదికాదు. చేతులుకాలిన పిమ్మట ఆకులు పట్టుకొని ప్రయోజనం లేదు. అమ్మపూర్వస్థితికి రావాలంటే! తాను పెళ్ళాడక తప్పదు, అవి చింతించి కళ్యాణానికి ఇష్టపడినట్లు తల్లితో చెప్పాడు. ఆమె ఆనందమున కవధులులేవు. తనకుకోడలు లేనికొరత తీరుతుంది. తన తనయుడు మళ్ళీపెళ్ళి చేసుకోబోతున్నాడు. ఇంతలోనే గౌరి ఆమె మనోఫలకంమీద నిలచింది. గౌరి ప్రతిబింబాన్ని చూడగనే శాంతమ్మకు దుఃఖంకట్టలు తేంచుకుప్రవహించింది. "అవును, ఇప్పుడు తనయుడు మళ్ళీ పెళ్ళాడ బోతున్నాడు. అప్పుడు తనయింటికి వచ్చే కోడలు గౌరిలావుంటుందని నమ్మకమేమిటి?" ఇంతలో మరొక ఊహ "వచ్చే ఆమె ఎటువంటిదైనా తన తనయునికిప్పుడు బార్యకావాలి. లేకపోతే అతనిబ్రతుకు చుక్కానిలేని నావలా అయిపోతుంది. అమ్మాగౌరి! నీకన్యాయంచేస్తున్నా నమ్మా!" అంటూ గొల్లుమంది.

తల్లి కళ్ళవెంట వెలువడుతున్న దుఃఖబాష్పములను గాంచిన రాజారాం, "అమ్మా ఎందుకమ్మా! దుఃఖిస్తావ్. నేను పెండ్లాడటం యిష్టంలేదా? ఇది నీప్రోద్బలమేగా అమా!"

తల్లి తనయుని మాటలకడ్డొస్తూ, "నాయనా! ఇవి దుఃఖాశ్రువులుగావు. నీ వివాహాన్ని తలంచుకొని ఆనందంతోవున్న నా కళ్ళనుండి వెలువడుతున్న ఆనందబాష్పములు." అని లేని నవ్వునుతెచ్చి పెట్టుకుంది. ఏమీతెలియని తనయుడు సంతృప్తిగా నిట్టూర్చాడు.

♦ ♦ ♦

రాజారాం. జానకిల వివాహం యథావిధిగా జరిగిపోయింది. జానకి కాపురానికొచ్చింది. ఆమెవచ్చినప్పట్నుంచీ భర్త ఆజ్ఞలేకపోయినా సినిమాలకనీ, షికార్లకనీ తిరుగుతూ డబ్బును దూబరదండిగా వెచ్చిస్తుంది: ఈ విధమైన అలవాట్లు నచ్చని శాంతమ్మ కోడలినుద్దేశించి," అమ్మా! అత్తింటిపడుచువు. నీవిలా తిరిగితే, నలుగురూ చూసి ఏమనుకుంటారు. నీవలా తిరుగుతుంటే, నీభర్త ఎంత బాధపడ్తాడో గమనించావా? ఒంటరి ఆడదాన్నిచూస్తే యీ సంఘానికి కళ్ళనుండి నెత్తురు బొట్లు పడ్తాయమ్మా! ఆ బొట్లు పడ్డాయో! అవినిన్నూ, నన్నూ మాత్రమేగాక, మన వంశాన్నే కూకటివ్రేళ్ళతో నిర్మూలిస్తాయిసుమా! నేనేమో అన్నాననుకోకు, ఇవాళ్నుంచీ నీవలా తిరగటానికి వీల్లేదు. ఇది ఆజ్ఞకాదు. ప్రార్థననుకో!"

శాంతమ్మ అంటున్న ప్రతిమాటా, జానకి గుండెల్లో ఆరనిఅగ్ని జ్వాలలను లేపిహృదయం దహించుకుపోవలసిందే! ఆమెప్రతి పదంలోని అర్థాన్నీ కొంతయినా జానకి గ్రహించియుంటే, ఒక్కొక్కమాట ఒక్కొక్కసమ్మెట పోటై, నరవరాల్నీ బాధించాల్సిందే! ఆ అత్త మాటలలోని మమతనామె మాటల్లోనైనా గ్రహించియుంటే శిరస్సువెయ్యి ప్రక్కలయ్యేట్టు బాదుకు చావాల్సిందే!

శాంతమ్మ అంటున్న ఒక్కొక్కమాటా సమ్మెట పోటుల్లా తగిలాయి. త్రాచుపామును మనంకర్రతో కొట్టనక్కరలేదు. చూడక త్రొక్కినా బుసబుకొడ్తూ లెగుస్తుంది. అంతేకాదు పగపడ్తుంది. అంతేగానీ "చూడకతొక్కా" డని అనుకోదు. అలాగే, జానకి తనకు తగిల్నిసమ్మెట పోట్లలాంటి మాటలకు ప్రతీకారం. కోసమే ప్రయత్నిస్తుంది. కానీ, "మనమలా తిరగటం తప్పని తనతప్పు సరిదిద్దుకోవటం ఆమెకు చాతకాని విద్యేఅయింది.

అందుకని, ఆమె అత్తమాటకు ఎదురు నడవాలనే తలంపుతో, షికారుకు బయల్దేరింది. ఆవేళ ఆఫీసు శెలవటంతో యింటివద్దనున్న రాజారాం, భార్య ప్రవర్తనకు వుద్రిక్తుడై ఆమెనుపిలచి "ఎక్కడికి?" ముక్తసరిగా అన్నాడు.

"షికారుకు" గీర్వాణంగా, క్లుప్తంగా భార్య సమాధానం. అమెతలబిరుసుచూచి రాజారాంకు అరికాలి మంటనెత్తికెక్కింది. ఇక వూరుకో లేకపోయాడు. భార్యను కొరకొరచూస్తూ "ఛీ! నీవు సంసారివా? సానివా?? నామార్యాధ నట్టేట ముంచటాని కవతరించిన శనిగ్రంహంలా వున్నావు, సిగ్గు బిడియంలేకుండా మగ వాళ్ళలో ఎలా తిరగ్గలుగు తున్నావు? నేటినుండీ నివిల్లు కదిల్నట్లు తెలిస్తే నీ విక్కడుండడానికి కూడా అర్హతుం డదు. నాయెదుట యింతధీమాగా ప్రవర్తిస్తున్న నీవు, నేను లేనప్పుడు నీకు అడ్డేవుండదు. నీ ప్రవర్తనమాను· లేదా! జాగ్రత్త!" అంతకంటే మాటలు పెగల్లేదు. కోపంకొద్దీ చెంపలమీద చెడామడా బాదొదిలిపెట్టాడు. ఆమె అప్పట్నుంచీ గృహకృత్యాల్లో నిమగ్నురాలైంది. కాని, ఆడే, కాలు - పాడేనోరు ఆగవంటారు. ఆమె ఆ యింట్లో గృహకృత్యములు నిర్వర్తిస్తూ, ఎక్కడికీ కదలకుండా వుండటమామెకు నాలుగు గోడలమద్యా బంధీ యయినట్లు భావిస్తోంది. భర్తకూ, అత్తకు సేవచేయుట మామెకు బానిసత్యపు సంకెళ్ళలో బాధింప బడుతున్నట్లు బావిస్తుంది. సావిత్రీ, అనసూయల వంటి సాధ్వీమ తల్లులకు జన్మస్థానమైన యీ భారత భూమిలో జానకి లాంటివారు పుట్టారంటే. అర్థం? మంచి వెనుకే చెడుంటుందంటారిదేనేమో!

రాజారాం, వివాహమాడి రెండు వత్సరాలవ్వొస్తు న్నా యీ మధ్యకాలంలో జానకితో, అతడనుభవించిన సంసారసౌఖ్యంలో నూటికి - మూడవ, వంతు కూడా అనుభవించలేక పోయాడు. అందుకని అతడు కుంటి వాడా? గ్రుడ్డివాడా? కుహూపా? సంపాయించటం చాతకాక డబ్బుకు కక్కుర్తిపడుతూ, భార్యను పోషించు కోలేనంతటిధన హీనుడా? ఈ యిబ్బందులేవీ అతని లేవు. మరటువంటప్పుడు భార్యా సౌఖ్యాన్ని పొందలేక సంసారాన్ని సక్రమమైన మార్గంలో నడపలేక పోయా డంటే? వీటన్నిటికీ ఒక్కే ఒక్క సమాదానం, జానకి అతని యెడలవిముఖత చూపడమే ముఖ్యకారణం. అంతేకాని - పైవేవీ కారణాలుకావు, అయితే ఆమెభర్త యెడల విముఖత చూపవలసిన కారణం? అతడు తన స్వేచ్ఛ కడ్డువచ్చాడనే, బాధే అందుకు నిదర్శనం, అందుకని ఆమె భర్తతో సరిగా మాట్లాడటం కూడా మానుకుంది. అటువంటప్పుడు అతనితో కులాసాగా కాలమెలా గడుపగలదు?

ఏరా! అంటే, ఏరా! ఏమండీ! అంటే, ఏమండీ! ఎవరెంత అగౌరవంగా మాట్లాడితే, అంత అగౌరవం గానూ, ఎవరెంత మర్యాదగా మాట్లాడితే అంత మర్యాధగానూ మాట్లాడే తత్వంగల రాజారాం, ఆ జానకి మాట్లాడక పోవటంతో, ఆమెను పలకరించటం కానీ, ప్రేమతో దృష్టులుపారించటం కానీ మానివేసాడు.

రోజులుగడుస్తున్నాయ్; వెతికి వెతికి కొరివితో తల గోక్కునట్లుగా, జానకిలాటి కోడల్ని కట్టుకొని ముద్దు ముచ్చటలులేక శోకసమున మునిగియున్న శాంతమ్మకు హృద్రోగంపుట్టు కొచ్చింది. ఆమె ఆరోజంతా అయా సంతో తల్లడిల్లి పోయింది. రాజారాం, డాక్టర్‌ను తీసుకువచ్చాడు. ఆయన శాంతమ్మ గొంతులో మందు పోసాడు. మంచి నీళ్ళకూడా గొంతుదిగటంలేదు. అటువంటప్పుడు డాక్టర్ల మందులు మాత్ర మేమి దిగుతాయి. డాక్టర్ రెండు - మూడు రోజులు మందు పోసిచూసాడు ఊహూ! గొంతుదిగలేదు. ఇకలాభం లేదని గరాళంపోసాడు, అంతే! అదిగూడా సరిగాదిగ లేదు. అప్పటికాకుమారుని కౌగిలించుకొని శోకస ముద్రంలో మునిగియున్న శాంతమ్మ శరీరం నీటిపై తేలిపోయింది. ఆమె యీ అనంతవిశ్వంలో కలిసి పోయింది.

తల్లి చావు తనయుని హృదయానికి గొడ్డలిపెట్ట యింది. భార్య సుఖంలో పాలుపంచుకొనక పోయినా, మాతృప్రేమలో బాధల్ని మరచి కాలాన్నీడుతున్న రాజా రాంకు, పిచ్చెక్కినట్లయింది. అతడు మాతృ విహీనుడై నిలువెల్లాకంపించి పోయాడు.

(తరువాయి 19వ పేజీలో)

(10వ పేజీ తరువాయి)

ఇక జానకిగుండె ఎంతరాయిచేసికొన్నప్పటికీ శాంతమ్మ ముఖాన్ని చూచేప్పటికది నీరై కళ్ళనుండి అశ్రువులు ధారలై ప్రవహించాయి. శాంతమ్మ ముఖంలోనే వున్నదాశాంతభావం. శాంతమ్మ వుత్తర క్రియలు యథావిధిగా జరిగిపోయాయి.

మాతృవిహీనుడైన రాజారాం, ఆఫీసుపనుల్లో అశ్రద్ధ చూపసాగాడు. రాజారాం తత్వంతెలిసిన ఆఫీసు యజమాని అతనిని ఒకనెల్లాళ్ళపాటు విశ్రాంతి తీసుకొమ్మని చెప్పాడు. అప్పటినుండి రాజారాం యింటి వద్ద దుఃఖంతో కూర్చోవటం భార్య భోజనంపెడితే, భోంచేయటం పండుకొమ్మంటే, పండుకోవటం. తెల్లవారింది, లెవమంటే లెవటం. అంతామిషన్ చేసినట్లు. అంటే మిషన్ మానవ సహాయంలేందే నడవనట్లెఇచ్చట రాజారాం జానకిసహాయంపై ఆధారపడి యున్నాడే, కానీ. తనంతట తను ఆలోచించుకొనే శక్తిగాని, తనెక్కడున్నాడు ? అనే జిజ్ఞాసగానీ లేశమాత్రమైనాలేదు. భర్తయొక్క యీ మార్పుకి అతని చేష్టలు జానకి అసహ్యించుకుంటుందేగానీ, తల్లి పోవటంతో వున్మాదిలా తయారైన రాజారాం! రాత్రిళ్ళు, "అదిగో అమ్మ అదుగో, అమ్మా ! ఒక్కసారిరావూ! నీ తనయునోసారి పలుకరించవూ ! నాతల్లీ ! నీ వీయింట్లో లేక్కపోవటంతో నాకు, నిద్దుర పట్టడంలేదు, నన్ను లాలించి జోకొట్టవూ! ఆఁ ! రావామ్మా ! నన్ను మరచావా ? మాతృప్రేమకు కరువైన యీ నాజీవితమింకెందుకు ? నన్ను కూడా నా అమ్మనుచేర్చు పరమేశ్వరా !" అని కలవరిస్తూ గట్టిగా కేకలేస్తుండేవాడు.

ఈ గొడవకు జానక్కి నిద్రాభంగమయ్యేది. అప్పుడామె విసుక్కునేది. అంతేకాదు చీదరించుకుంటూ, 'ఇక నోర్మూయ్యండి' అంటూ గట్టిగా కేకేసేది. స్వప్నావస్థలోపడి బాధపడుతున్న రాజారాం, జాగ్రదావస్థకువచ్చి భార్యను చూడగనే, ఆమె రౌద్ర స్వరూపాన్ని కాంచగనే ఏదో తన అభిమానం దెబ్బతిన్నట్లుగా ముఖంపెట్టి అమెమీద కోపం వచ్చినప్పటికీ, అతడు అరోగ్యంగా లేక నీరసీస్థితిలో నున్నందున, ఏమీ చేయలేక ప్రక్కకొదిగి పండుకోనేవాడు.

రోజులు గడుస్తున్నాయ్ ! రాజారాం తల్లిమీద బెంగచే ఆహారాన్ని ద్వేశించాడు. అంటే ! ఆహారమంటెనే అతనికి వాంతుల పర్యంతంగావుంది. అన్న ద్వేషీ బ్రహ్మద్వేషీ ఎక్కువకాలం బ్రతకడంటారు, దానికి నిధర్శనమో అన్నట్లుగా రాజారాం, వ్యాధిగ్రస్తుడయ్యాడు. రాత్రింబవళ్ళ 'అమ్మా ! అమ్మా ! అంటూ రామనామాన్ని జపించినట్లు జపించేవాడు. అమ్మంటే అతని కంతప్రేమ. అమ్మ ! అబ్బ ! ఆపర ! ఆ అమ్మ ! అనేమాటలోనే వుందమృతం. రాజారాం వాళ్ళనాన్నను చూసి తల్లిని మరుద్దామనుకుంటే, ఆ తండ్రి కూడా ఏనాడో కరవయ్యాడీ అభాగ్యునకు ! అఁ! అయినా మాతృప్రేమ కంటే మించిందెక్కడుంటుంది. పోనీ భార్యయినా తనను లాలిస్తుందనుకొంటే, ఆమె షికార్లేమో ! ఆమేమో ! ఆమె గొడవలేమిటో ఆమెకు, అంతేకాని, భర్త ! తాళిగట్టినపతి ! బాధతో కొట్టుకుంటుంటే ఆమెకాతనిసంగతే పట్టలేదు. అహా ! భారత దేశంలో కూడా యిటువంటి వారిని సృష్టించిన ఆ విధి లీల లేమనంగలము ?

ఒకరోజున రాజారాం, "అమ్మా ! అమ్మా !" అని విలపిస్తూ ఆయాసం రావటంతో యిక వుచ్చరించలేక నూతిలోనుంచి మాట్లాడినట్లు "జానకీ కాసిని మంచి నీళ్ళివ్వవూ ?" అన్నాడు.

అయ్యగారి మాటలమ్మగారికి వినబడినప్పటికీ ఆమె వాటిని లెక్కచేయక దాహానికి నీరివ్వనందున, ఆమాటలరణ్య రోధనాలయ్యాయనే చెప్పాలి.

దాహన్నణుచుకోలేని రాజారాం, ఆమె నీరివ్వకపోవటంతో వుగ్రడై "జానకీ మంచినీరు" అంటూ గట్టిగా! శక్తినంతా కూడగట్టుకొని అరిచాడు.

జానకి చురచుర మంటూ. నీళ్ళగ్లాసుతో రివ్వునవచ్చి చూపులతోనే విషాన్నొలికిస్తూ పోయింది.

ఆమె చూచినవిషపు చూపుకు రాజారాం, నిర్విణ్ణుడయ్యాడు, నే నంటే జానకికింత అసహ్యందేనికి ? నేనురోగపీడితుణ్ణనా? అలా అనుకుంటే, మొదట్నుంచీ

ఆమె తీరింతేగా! ఆహాతనగతి చివరికెలా అయింది. తనతల్లే వుంటే! ఈ నాడు తనభార్యలాగా విషపు చూపుచూసేదా? లేదు. అమ్మచూపుల్లోనే కళ్ళనీళ్ళు పెట్టుకొనేది. అవినీళ్ళు కావు. అమ్మయే యనేడి పాలసముద్రమునుండి బయటకుబుకుతున్న స్తన్య కెరటములు ఆమె మాటల్లోనే అమృతం వర్షిస్తుంది. అటువంటి అమ్మలేనివాని జీవితమెందుకు?.........అని యింకేమోమో మనస్సులో అనుకొని భాధపడుతున్న రాజారాం చెవులకు– "అమ్మయ్యో!" అన్న కేక వినబడింది. తరువాత నిశ్శబ్దం. ఎవరిదాకేక? ఇంకె వ్వరిది. జానికిదే! ఏమిటా అంతగా కేకకేసిందని రాజారాం, కాలుక్రిందపెట్టలేనంత రోగగ్రస్థుడై యుండి కూడా మెల్లగా కుంటుకుంటూ వంటింట్లో కెళ్ళాడు.

వంటింట్లో అతను మొదటగా చూచింది జరజర పాకిపోతున్న పామును. తరువాత చాపచుట్టగా పడియున్న జానకిని. భారతదేశంలో అంటే పతివ్రత లకు జన్మస్థానమైన యీదేశంలో జానకిలాటి పతిద్వేషిని చూస్తే, భారతరక్తం ప్రవహిస్తున్న ఆపాముకు బాధ కలిగుండాలి. అందుకే – జానకిని యీలోకానికి వేఱు చేసింది. భార్యశవాన్ని, ప్రాకిపోతున్న పామును చూడ గానే, అసలే నీరసస్థితిలో నున్నరాజారాం అలాగే పడిపోయాడు. అంతే అతని ఆత్మ పరమాత్మను కలి సింధి. ఈ రంగస్థలంలో అతని జీవితనాటకంముగి సింది. వారి సంసారం కూకటివ్రేళ్ళగలా కూలి పోయింది. ఇహంలో భార్యతో సుఖాన్నిపొంది భార్యను రంజింపచేయలేక, తనకోసం అష్టకష్టాలుపడి తనొ్నకమనిషిని జేసిన తల్లిని ఆనందింపజేయలేక, చివరకతడూ సుఖాన్నొందలేక భాధలు పొందిన రాజా రాం, పరంలోనైనా సుఖింవాలని! వెళ్ళాడు.



SEENU & CO., 28.K. TANDAVARAYA GRAMANI ST. MADRAS-21.
GRAMS: "ORCAS" (ESTD 1946) PHONE 55357.
BRANCH: SINGAPORE-8 (CEYLON) AGENTS: N.C.M. STORES 82, MAIN ST. COLOMBO-11.
(ADVT. PERMITTED UNDER G.O.MS. NO 1121 HEALTH.)